RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 18 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 172 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



శబరిమలలో తిరుపతి తరహా

మెగా ప్రాజెక్టు

- కేరళ సీఎం కీలక ప్రకటన
- తిరుపతి మోడల్‌లో శబరిమల అభివృద్ధి.. కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అయ్యప్ప భక్తులకు అత్యాధునిక వసతులు
- సమగ్ర మౌలిక వసతుల కల్పన
- కొచ్చి విమానాశ్రయంలో 5,000 చదరపు అడుగుల్లో ప్రత్యేక సేవా కేంద్రం
- భక్తుల రాకను మరో 50 శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

సమ్మక్క సాగర్‌కు ఎన్వోసీపై కదలిక!

- ఛత్తీస్‌గఢ్ సీఎంతో రేవంత్‌రెడ్డి కీలక భేటీ
- నిరభ్యంతర పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్‌సాయి
- ఎన్వోసీ ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామని హామీ
- ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో ముంపుపై స్పష్టత
- 6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు
- నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం



హైదరాబాద్ / రాయ్‌పూర్

తెలంగాణలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చే లక్ష్యంతో చేపట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయితో భేటీ అయి, తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) ఇవ్వాలని కోరారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపింది. ప్రధాని మోదీతో చర్చల అనంతరం రాయ్‌పూర్‌కు సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రెండు రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనూ ఈ అంశంపై చర్చించిన రేవంత్‌రెడ్డి, మంగళవారం దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ - మిగతా3లో



ఆయిల్ పామ్ రైతులకు

80:20 ఆదాయ వాటా?

- 75:25 నిష్పత్తిని మార్చాలని రైతుల విజ్ఞప్తి..
- కేంద్రానికి లేఖ రాయాలని అధికారులకు తుమ్మల ఆదేశం
- టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధరకు డిమాండ్..
- 80:20 విధానంతో రూ.1,516 అదనపు ఆదాయం వస్తుందని రైతుల వివరణ

హైదరాబాద్

ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు మరింత ఆదాయం కల్పించేలా ఆదాయ పంపిణీ నిష్పత్తిని 75:25 నుంచి 80:20కి మార్చాలని రైతులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. రైతులకు ప్రస్తుతం అమలవుతున్న ఆదాయ వాటా విధానంలో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి వెంటనే లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల - మిగతా3లో



వాయు కాలుష్యంలో 40 శాతం బాధ్యత నాదే

- రవాణా రంగం నుంచి వెలువడుతున్న ఉద్గారాలపై కీలక వ్యాఖ్యలు..
- ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగానికి పిలుపు
- రవాణా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు విధాన నిర్ణేతగా తనకూ బాధ్యత ఉంది
- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

భారత్‌లో భారీ పెట్టుబడులకు

అమెజాన్ సై..

- పునరుత్పాదక రంగంపై ఫోకస్
- భారత్‌లో రూ.58 వేల కోట్ల పైచిలుకు పెట్టుబడి
- కర్ణాటక మధ్యప్రదేశ్ రాజస్థాన్‌లలో నాలుగు భారీ ప్రాజెక్టుల ప్రకటన
- 2 గిగావాట్లకు చేరనున్న అమెజాన్ హరిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం



భారత్-ఆసియాన్ బంధం మరింత బలోపేతం

- ఇండో-పసిఫిక్ భద్రతకు క్వాడ్.. ఆసియాన్‌తో వ్యూహాత్మక బంధం!
- శాంతి, స్థిరత్వం, అభివృద్ధే లక్ష్యంగా భారత్ అడుగులు
- మనీలాలో ప్రధాని మోదీ కీలక ప్రసంగం..
- సముద్ర భద్రత నుంచి సెమీకండక్టర్ల వరకు సహకారం..
- ఆసియాన్ దేశాలకు పలు ప్రతిపాదనలు



కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు..

హామీల అమలేది?



- అభయహస్తం హామీలు అమలు కాలేదంటూ హరీశ్‌రావు విమర్శలు
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రుణమాఫీ, రైతు భరోసా నిధులపై ప్రశ్నలు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. గొప్పగా ప్రకటించిన అభయహస్తం హామీలు నెరవేరకపోవడంతో అది 'మొండి హస్తం'గా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ - మిగతా3లో

విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి

- రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీ కౌంటర్
- సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
- తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
- విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత

కోటి కుటుంబాలకు బీమా భరోసా

- తెలంగాణలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- నవంబర్ 19న సిద్దిపేట నుంచి ప్రారంభం
- కుటుంబ పెద్దకు జీవిత బీమా రక్షణ
- గ్రామగ్రామాన దరఖాస్తుల స్వీకరణ
- పాత బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు
- కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు



హైదరాబాద్

తెలంగాణలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే వేదిక నుంచి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి పథకాల అమలుపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ - మిగతా3లో

మోదీ ప్రభుత్వ విధానాలే ద్రవ్యోల్బణానికి కారణం

- నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి
- నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం..
- ప్రధాని రాజకీయాల్లో బిజీగా ఉన్నారంటూ కాంగ్రెస్ విమర్శ
- ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి



మహాన్ న్యూస్

జిల్లా లోనే అత్యధికంగా నియోజకవర్గానికి పింఛన్ ల మంజూరు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :17-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. నిర్మల్ జిల్లా లోనే అత్యధికంగా ముధోల్ నియోజకవర్గానికి చేయూత పింఛన్ లు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ మండల కేంద్రం లోని ధిలక్స్ ఫంక్షన్ హల్ లో చేయూత పింఛన్ మంజూరీ పత్రాలు పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.. గత పది సంవత్సరాలు గా పేదలు పింఛన్ అందక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వం, అధికారుల సహకారం మూలంగా ముధోల్ నియోజకవర్గం లో 5వేల మందికి చేయూత పింఛన్ లను అందిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు, వితంతువులకు ఒంటరి



మహిళలకు, గీత కార్మికుల కు పింఛన్ అందించడాన్ని స్వాగతిస్తున్నామని అదే విధంగా వృద్ధులకు పింఛన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6వేలు, వృద్ధులకు 4వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై అసెంబ్లీ లో మాట్లాడనున్నట్లు చెప్పారు. ముధోల్ మండల కేంద్రం లో 5 కోట్ల రూపాయల నిధుల తో సి సి రోడ్ల



నిర్మాణం,4 కోట్ల నిధుల తో కస్తూరిబా పాఠశాల భవనం, 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు..ప్రభుత్వం ప్రతి విడత లో 3500 1000 ఇండ్లు మాత్రమే మంజూరు చేసిందన్నారు.. త్వరలో కొత్త వారికి ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.. కార్యక్రమం లో అధికారులు, సర్పంచ్ లు, నాయకులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు..

పర్వతనేని ఉపేంద్రనాథ్ చౌదరి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

పర్వతనేని ఉపేంద్ర గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 27 సెప్టెంబర్ 1936 రోజున మరణము 17 నవంబర్ 2009 రోజున మాజీ పార్లమెంటు సభ్యుడు మాజీ కేంద్ర మంత్రివర్యులు పార్లమెంటు మాజీ సభ్యుడు నియోజకవర్గం విజయవాడ వ్యక్తిగత వివరాలు 27 సెప్టెంబర్ 1936 రోజుల పోతునూరు తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో జన్మించినాడు మరణము 17 నవంబర్ 2009 రోజున వయస్సు 73 సంవత్సరంలో రాజకీయ పార్టీ తెలుగుదేశం భారత జాతీయ కాంగ్రెస్ ప్రజారాజ్యం సంతానం ముగ్గురు కుమారులు ఒక కుమార్తె నివాసం విజయవాడ మతం హిందూ మతం జననము ఇతను తూర్పుగోదావరి జిల్లాలోని పోతునూరు గ్రామంలో జన్మించినాడు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎంఏ ఇంగ్లీష్ పట్టాను పొందినాడు వసుంధర గారిని 1956లో పెళ్లి చేసుకున్నాడు రైల్వే మంత్రిత్వ శాఖలో కలకత్తాలో జాయిన్ డైరెక్టర్గా పనిచేశాడు జనతా పార్టీలోని మధు దండావతే రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో 1977 నుండి 979లో స్పెషల్ అసిస్టెంట్ గా పేరు పొందినాడు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొలి రోజుల్లో కార్యదర్శిగా పార్టీ రూపురేఖలు తీర్చిదిద్దడంలో నందమూరి తారక రామారావుకు సహకరించి మంచి పేరు సంపాదించాడు 1984 నుండి 1990 మధ్యకాలంలో రాజ్యసభ సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరించినాడు 1989లో జనతా ప్రభుత్వం నేతృత్వంలో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మంత్రివర్గంలో ఇతని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టినాడు 1989 నుండి 1990 సమర్థవంతంగా నిర్వహించినాడు ఆ కాలంలో ప్రసార భారతి బిందు ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర పోషించినాడు 1990లో తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యాడు కాంగ్రెస్ పార్టీలో చేరి 1996 నుండి 1998 లలో విజయవాడ లోక్సభ నియోజకవర్గం నుండి 11వ 12వ లోక్సభ కు ఎన్నికయ్యారు 2009 ఎన్నికల ముందు ఇతను ప్రజారాజ్యం పార్టీలో చేరినాడు తన రాజకీయ అనుభవాల గురించి ఇతను గత స్వాగతం అనే పుస్తకం పరమపదించినాడు ఇతనికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ప్రముఖ రాజకీయ నాయకులు లగడపాటి రాజగోపాల్ ఇతనికి స్వయానా అల్లుడు ఈరోజు పర్వతనేని ఉపేంద్ర గారి వర్ధంతి సందర్భంగా మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బీసీఐఎఫ్ స్టేట్



కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కరుణాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

అశోక్ సింగల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

అశోక్ సింగల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 27 సెప్టెంబర్ 1926 మరణము 17 నవంబర్ 2015 ఒక భారతీయ కార్యకర్త మరియు 20 సంవత్సరాలకు పైగా హిందూ సంస్థ విశ్వహిందూ పరిషత్ వి హెచ్పి యొక్క అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా మరియు అయోధ్య రామ జన్మభూమి ఉద్యమానికి బాధ్యత వహించినారు దీర్ఘకాలంగా క్షీణిస్తున్న శారీరక ఆరోగ్యం కారణంగా డిసెంబర్ 2011లో విశ్వహిందూ పరిషత్ లో ఆయన స్థానంలో మరొక రన్ని నియమించినారు ఆయన తరువాత ప్రవీణ్ తోగోడియా నియమితులయ్యారు సింగల్ అనారోగ్యంతో బాధపడినప్పటికీ తన మరణానికి ఒక్క నెల ముందు వరకు పనిచేశాడు పుట్టింది 27 సెప్టెంబర్ 1926 ఆగ్రా ఆగ్రా మరియు అవుట్ సంయుక్త ప్రావిన్సీలు బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ భారతదేశం మరణము 17 నవంబర్ 2017 వయస్సు 89 సంవత్సరములు మరణ స్థలము గుర్గావ్ హర్యానా భారతదేశం విద్య బిటెక్ ఐఐటీ బి హెచ్ యు వృత్తి విశ్వహిందూ పరిషత్ మాజీ నాయకుడు అవార్డులు పద్మశ్రీ అవార్డు జీవితం సింగల్ ఆగ్రాలో జన్మించినాడు అతని తండ్రి శ్రీ మహావీర్ సింగ్ సింగల్ గ్రామం ఆత్రవళి అలీ గడ్జిల్లా ఒక ఐపీఎస్ ఇండియన్ సివిల్ సర్వీస్ ప్రభుత్వాధికారి అతనికి ఆరుగురు సోదరులు మరియు ఒక సోదరి ఉన్నారు అతని అన్నలు త్రిపుర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి విరమణ చేసిన వినోద్ పి సింగల్ ఉదయపూర్ లో నివసిస్తున్న వ్యాపారవేత్త ప్రమోద్ పి సింగల్ మరియు అతని తమ్ముళ్లు యూపీ పోలీస్ మాజీ డిజిపి మరియు బిజెపి రాజ్యసభ ఎంపీ అయిన బీపీ సింగల్ బొంబాయి లోని నివసిస్తున్న వ్యాపారవేత్త పీయూష్ సింగల్ మరియు ఢిల్లీలో నివసిస్తున్న వ్యాపారవేత్త వివేక్ సింగాల్ అతని సోదరి ఉషారాణి సింగాలు కూడా సంఘ ప్రచారకంగా ఉండే మహిళా విభాగానికి నాయకత్వం వహించినారు సింగల్ 1950లో వారణాసిలోని వెండి అనేది స్ట్రూట్ ఆఫ్ టెక్నాలజీ బిహెచ్యు నుండి మెటాలజికల్ ఇంజనీరింగ్ లో బ్యాచిలర్ డిగ్రీ పొందినారు సింగల్ హిందూస్థానీ సంగీతంలో శిక్షణ పొందిన గాయకుడు అతను పండిత్ ఓంకారనాథ్ ఠాకూర్ వద్ద విద్యా అభ్యసించినాడు ఆయన 17 నవంబర్ 2017న గురుగావ్ లోని వేదాంత మెడిసిటీ ఆసుపత్రిలో 89 సంవత్సరాల వయసులో మరణించినారు, 1 అక్టోబర్ 2017 న హిందుత్వ కే పురోధ అనే పుస్తకాన్ని అప్పటి భారత హోం మంత్రి రాజ్నాథ్ సింగ్ అధికారికంగా ప్రారంభించారు ఈ పుస్తకం ఆయన రాజకీయ పార్టీకి మరియు భారతదేశంలో అన్ని అంకితభావాలను వివరిస్తుంది దీనిని మహేష్ భాగచంకత రాసినారు తత్వశాస్త్రం అశోక్ సింగల్ తన హిందూ అభిప్రాయాలను బహిరంగంగా ప్రచారం చేసినాడు 1989 తర్వాత జరిగిన ప్రతి బహిరంగ సభలో ఆయన ఎక్కడ ప్రసంగించిన కచ్చితంగా హిందూ మరియు హిందువుల ప్రయోజనాల గురించి చర్చలు జరిగినాయి ఈరోజు అశోక్ సింగల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు



లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగు యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

డబ్బుల విషయంలో గొడవపడి తల్లిని హత్య చేశాడు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. శంకరంపేట్ ప్రతినిధి. తెలంగాణ స్టేట్.శివాయిపల్లి గ్రామానికి చెందిన చిలకముక్కు పాపయ్య అనే వ్యక్తి మద్యం మత్తులో తన కన్నతల్లి మరియు భార్యతో గొడవపడి చిలకమ్మకు పాపయ్య అనే వ్యక్తి తన తల్లి వల్లే డబ్బులు సమస్య అని కోపంతో పక్కనే ఉన్న రోకలిబండతో తలపై గట్టిగా కొట్టడం వల్ల అధిక రక్తస్రావం రావడంతో 108 అంబులెన్స్ లో నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్ కు తరలించగా అక్కడ వీధిలో ఉన్నటువంటి వైద్యులు ఇదివరకే మరణించినట్టు చెప్పారని దీనిపై వారి పెద్దమ్మ కొడుకు అయినటువంటి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి గారు కేసు దర్యాప్తు చేస్తున్నారని వివరించారు





జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మల్ నందు 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 17-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. రోజున గ్రంథాలయ పాఠకుల కొరకు నిర్వహించిన వ్యాసరచన పోటిలు, గ్రంథాలయ ప్రతిజ్ఞ మరియు ధ్యానం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం లో గ్రంథాలయాలకు పాఠకులు పాల్గొనడం జరిగింది ఈ గ్రంథాలయ వారోత్సవాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సయ్యద్ అర్జుమంద్ అలీ, చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్మల్ గారు మరియు నిర్మల్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కృతిన్ కుమార్ గారు మరియు గ్రంథాలయ అధికారులు శ్రీమతి పి. విజయశ్రీ గారు, శ్రీమతి ఎస్. సునీత గారు, శ్రీ బి. లెనిన్, శ్రీ డి. బాబురావు, శ్రీమతి ఇ. మంజుల గారు, శ్రీమతి యం. శ్రీకన్య, శ్రీ శంకర్ గారు లైబ్రరీ సహాయకులు శ్వేతా, ఆనంద్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ విధముగా ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయనైనది.

కుబీర్ మండల లో కొత్తగా 639 లబ్ధిదారులకు ఫించన్లు మంజూరు...

కుబీర్ ఎం.పీ.డీ.ఓ భూమారావు.



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది: 17-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం కొత్తగా ఫించన్లు మంజూరు చేసిందని ఎం.పీ.డీ.ఓ భూమా రావు. తెలిపారు.మండల వ్యాప్తంగా మొత్తం 778 మంది కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, పరిశీలించిన అనంతరం 639 మందికి పింఛన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పెన్షన్ అందనుండడంతో ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు.

మాల్ ప్రాక్టీస్ లో పట్టుబడి విద్యార్థి డిబార్...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి కుబీర్ మండల ప్రతినిధి). తేది 17-11-2026. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు నిన్న ప్రారంభమయ్యాయి. భైంసా పట్టణం గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ లో జరిగిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతూ ఒక విద్యార్థి డిబార్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రొల్ల బుచ్చయ్య పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నిర్మల్ డిపో నుంచి అరుణాచలానికి కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి).తేది : 17-11-2026. నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ నెల 23న నిర్మల్ బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పండరి తెలిపారు.అరుణాచలంలో ఈనెల 24 వ తేదీన జ్యోతి దర్శనం కోసం ఈ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.నిర్మల్ నుండి అరుణాచలేశ్వరుని భక్తులు అధిక సంఖ్యలో ఉండటం వల్ల ప్రతీ సంవత్సరం అరూణాచలానికి ప్రత్యేక బస్సులు నడుపుతామని, ఈ సౌకర్యాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

మహాన్ న్యూస్

యువతా! నీ పయనం ఎటువైపు?

నేను ఈ మధ్య మన ఊరి యువకులను చూస్తుంటే, నా మనసు బాధపడుతుంది. ఎందుకంటే, కొంతమంది యువకుల పయనం సరైన దారిలో వెళ్లడం లేదు. ౧ "నీ పయనం పక్కదారి వైపు కాదు, నీ గమ్యం వైపు ఉండాలి." "నువ్వు నడిచే దారే, రేపటి యువత నడిచే రహదారి అవుతుంది." పయనం ఎక్కడ తప్పుతుంది? పయనం ఒక్కసారిగా తప్పదు. అది చిన్నగా మొదలవుతుంది. మొదట స్నేహం పేరుతో సరదా. "ఒక్కసారి ట్రై చెయ్ రా, ఏం కాదు" అని స్నేహితుడు అంటాడు. ఆ ఒక్కసారి, క్రమంగా అలవాటు అవుతుంది. "ఒక్కసారి అంటేనే ప్రమాదం మొదలవుతుంది. ఎందుకంటే ఒక్కసారితో ఆగేది ఏ వ్యసనం కాదు."1. డ్రగ్స్, తాగుడు, చెడు వ్యసనాలు ఈ రోజు మన యువతలో చాలా మంది డ్రగ్స్, తాగుడు, గంజాయి, సిగరెట్ వంటి చెడు వ్యసనాల వైపు వెళున్నారు. ఇది మన కళ్ళ ముందు జరుగుతున్న రియాలిటీ. "నీవు తాగేది డ్రగ్స్ కాదు, నీ తల్లి కన్నీళ్లు. నీవు కాల్చేది సిగరెట్ కాదు, నీ భవిష్యత్తు." "తాగుడు నిన్ను తాగుతుంది. మొదట నువ్వు తాగుతావు, తర్వాత తాగుడు నిన్ను తాగేస్తుంది." "బాధలో ఉన్నప్పుడు వ్యసనం వైపు వెళ్లకు, బాధ్యత వైపు వెళ్ళు. వ్యసనం నిన్ను ముంచుతుంది, బాధ్యత నిన్ను లేపుతుంది." 2. ఎలక్షన్ వచ్చింది – యువత పయనం ఎటువైపు? ఎ. పార్టీ కోసం బట్టలు చించుకోవద్దు ఎలక్షన్ వచ్చిందంటే చాలు, మన యువకులు రెండు గ్రూపులుగా విడిపోతారు. స్నేహితులే శత్రువులు అవుతారు. "గొడవ పడటం వీరత్వం కాదు, గొడవను ఆపడం వీరత్వం." "పార్టీలు వస్తాయి, పోతాయి. కానీ స్నేహం, కుటుంబం, ఊరు ఎప్పుడూ నీతోనే ఉంటాయి."బి. బీర్ బిర్యానీకి ఓటు అమ్ముకోవద్దు "బిర్యానీ ఒక రోజులో అరిగిపోతుంది, బీర్ ఒక రాత్రిలో దిగిపోతుంది. కానీ నీ తప్పుడు నిర్ణయం 5 సంవత్సరాలు నిన్ను వెంటాడుతుంది." "ఓటు అంటే బిర్యానీ కోసం కాదు, బిడ్డల భవిష్యత్తు కోసం."3. అసలు పాయింట్ – ప్రశ్నించడం నేర్చుకో యువతా! యువతా, ఇదే మనం మర్చిపోతున్న అతి ముఖ్యమైన విషయం. మనం ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని



ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని ప్రశ్నించడం మానేశాం. ఎవరేం చెబితే అది నమ్మేస్తున్నాం. "ప్రశ్నించడం నేర్చుకో. ప్రశ్నించని యువత, బానిస యువతతో సమానం." "ప్రశ్నించే యువతే, దేశాన్ని మార్చే యువత." ఎవరిని ప్రశ్నించాలి? ఎలా ప్రశ్నించాలి?1. నాయకుడిని ప్రశ్నించు: నీ ఊరికి వచ్చిన నాయకుడిని

వెళ్తాడు." 3. ఓటు వేసే ముందు ప్రశ్నించి ఓటు వేయి: డబ్బు, భోజనం చూసి కాదు, మనిషి నిజాయితీ చూసి. చివరగా "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు ఆగకండి." – స్వామి వివేకానంద "కలలు కనండి, కలలను నిజం చేసుకోవడానికి కష్టపడండి." – డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం యువతా! నీ పయనం డ్రగ్స్ వైపు కాదు, నీ గమ్యం వైపు ఉండాలి. నీ పయనం తాగుడు వైపు కాదు, నీ భవిష్యత్తు వైపు ఉండాలి. నీ ఉండాలి. నీ పయనం బీర్ బిర్యానీ వైపు కాదు, నీ ఆత్మగౌరవం వైపు ఉండాలి. "నీ పయనం పక్కదారి వైపు కాదు, నీ గమ్యం వైపు ఉండాలి."౧ "నువ్వు నడిచే దారే, రేపటి యువత నడిచే రహదారి అవుతుంది." నువ్వు ప్రశ్నిస్తే, నీ ఊరు మారుతుంది. నువ్వు లేస్తే, నీ కుటుంబం లేస్తుంది. నువ్వు గెలిస్తే, ఈ తరం గెలుస్తుంది.– పేరం అలేఖ్య బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్ అడ్వకేట్

ఇస్మాయిల్ బీ వైద్య చికిత్సకు రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు కృషి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్: 17 సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన సిద్దాపూర్ గ్రామ నివాసి ఇస్మాయిల్ బీ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ–ూూజ)ద్వారా రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారి చొరవతో మంజూరైన ఎల్ఓసీని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల భారం తగ్గనుంది. కార్యక్రమంలో ఫయాజ్, ఎండీ యూసుఫ్, ఎండీ అహ్మద్, ఇస్మాయిల్, షైబాజ్,ఆసిఫ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డితో ఫోటో కోసం సైకిళ్లపై వచ్చిన చిన్నారులు

వీరభద్రనగర్ కాలనీ నుంచి ఐబీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న పది మంది పిల్లలు

చిన్నారులతో సరదాగా ముచ్చటించి, ఫోటోలు దిగిన జగ్గారెడ్డిలిలి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :17తమ అభిమాన నాయకుడు జగ్గారెడ్డితో ఒక్క ఫోటో దిగాలన్న చిన్నారుల కోరిక నెరవేరింది. సంగారెడ్డి పట్టణంలోని వీరభద్రనగర్ కాలనీకి చెందిన పది మంది పిల్లలు సోమవారం సాయంత్రం సైకిళ్లపై ఐబీ గెస్ట్‌హౌస్‌కు వచ్చి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిశారు. సోమవారం సాయంత్రం 7 గంటల సమయంలో జగ్గారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఉన్నారనే విషయం తెలుసుకున్న చిన్నారులు ఆయనతో ఫోటో దిగాలన్న ఉత్సాహంతో తమ సైకిళ్లపై అక్కడికి చేరుకున్నారు. తనను కలిసేందుకు ప్రత్యేకంగా వచ్చిన చిన్నారులను చూసిన జగ్గారెడ్డి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఏం చదువుతున్నారు? ఏ స్కూల్‌కు వెళ్తున్నారు? ఎక్కడి నుంచి వచ్చారు? అంటూ సరదాగా ప్రశ్నిస్తూ వారితో కొద్దిసేపు గడిపారు. అనంతరం చిన్నారులందరితో కలిసి ఫోటోలు దిగారు. తమ అభిమాన నాయకుడితో ఫోటోలు దిగాలన్న కోరిక నెరవేరడంతో పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. జగ్గారెడ్డికి థాంక్స్ చెప్పి తిరిగి తమ సైకిళ్లపై ఇళ్లకు బయలుదేరారు. రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలతో నిత్యం బిజీగా ఉండే జగ్గారెడ్డి తనను కలిసేందుకు వచ్చిన చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించడం ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మాటలు ఆరు గ్యారంటీలు.. చేతల్లో మాత్రం తూట్లు! మూడేళ్ల కాంగ్రెస్ పాలనపై ధ్వజం.

మూడేళ్లు గడిచినా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలుకాలేదు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.. ప్రజలను నయవంచన

చేసిన కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ఆగ్రహం

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :17
సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు... తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి విమర్శించారు. 2023 ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మేనిఫెస్టోను చేతిలో పట్టుకొని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానంగా భావించి అమలు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. కానీ నేడు ఆ హామీల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అందించిన రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదన్నారు. రైతులకు రూ.15 వేల పెట్టుబడి సాయం, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, అన్ని పంటలకు బోనస్, పూర్తిస్థాయి రుణమాఫీ వంటి హామీలు కూడా నెరవేరలేదని ఆరోపించారు. అదేవిధంగా రైతుబంధు పథకాన్ని నీరుగార్చారని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయలేదన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు, ఇస్తామని చెప్పి



ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తూ కాలం గడుపుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఓటు చోరీ అంటూ విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సహకార బ్యాంకుల ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానంలో పదవులు కట్టబెట్టడమే ప్రజాస్వామ్యమా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ప్రజలు ఇచ్చిన ప్రతి హామీని గుర్తుపెట్టుకున్నారని, ఎన్నికల సమయంలో వాటిపై నిలదీస్తారని హెచ్చరించారు. హామీల అమలు కోసం ప్రజలతో కలిసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాసిని శ్రీకాంత్, పరుశురాం , అఖిల్ తదితరులు ఉన్నారు.

సిద్దిపేట రాకతో సి ఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటతో పాటు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు రూ 350 కోట్లు కేటాయించాలి

మల్లన్న సాగర్ భూ బాధితులను రేవంత్ రెడ్డి ఆదుకోవాలి

దుబ్బాక చేనేత,పద్మశాలి కార్మికులకు ప్రత్యేక పథకాన్ని ఏర్పాటు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి కి బీ ఎల్ ఎఫ్ చైర్మన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు లేఖ



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 17: తెలంగాణ రాష్ట్రంలోనే దుబ్బాక నియోజకవర్గశీ అభివృద్ధి లో వెనక బాటు ఉందని, పలు రాజకీయ నాయకులు తమ స్వార్థ పూరిత రాజకీయాల కోసం పాకులాడుతున్నరే తప్ప అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని బీ ఎల్ ఎఫ్ చైర్మన్ (బహుజన లిబరల్ ఫ్రంట్) శ్రీరాం రామకృష్ణ ప్రభు అన్నారు, దుబ్బాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి ఎస్ పి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాచవరం వెంకటేశ్వరరావు తో కలిసి మాట్లాడారు, దుబ్బాక చేనేత అద్భుత కళలకు నిలువెత్తు నిదర్శనం, కావున దుబ్బాక నియోజకవర్గ పరిధిలో పని చేసే చేనేత, పద్మశాలి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రూ 50 కోట్లు కేటాయించాలని, దుబ్బాక మున్సిపాలిటీ కి పలు వార్డు లలో అభివృద్ధి పనులకు రూ 80 కోట్లు, నూతనంగా ఏర్పాటు చేసిన భుంపల్లి అక్బర్పేట మండలం, రాయపోల్, నార్సింగ్ మండలల అభివృద్ధికి పలు గ్రామ పంచాయితీ లకు రూ 10 లక్షల చొప్పున రూ 65 కోట్లు కేటాయించాలని, మిర్దొడ్డి, చెగుంట మండలాలకు రూ 10 కోట్ల చొప్పున రెండు మండలలకు కలిపి రూ 20కోట్లు కేటాయించాలని వీటిపై అధికారులు దుబ్బాక నియోజకవర్గ ఏడు మండలకు ప్రణాళికలు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు, మల్లన్న సాగర్ ఏర్పాటుతో తమ గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని తమ బ్రతుకులను అంధకారంలోకి నెట్టివేసిన మల్లన్న సాగర్భూ బాధితులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వారికి తగిన పరిహారంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని బీ ఎల్ ఎఫ్ చైర్మన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు కోరారు,రైతులకు సాగునీరు, విద్యుత్ , గిట్టుబాటు ధర వంటి సంక్షేమ పథకాలతో పాటు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సాన తిరుపతి, గుండా శ్రీనివాస్, మల్లేశం, వెంకటేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సింగర్ అక్షరశ్రీ విద్యార్థినికి రెండవ బహుమతి

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 17-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. హైదరాబాద్, హై టెక్ సిటీ లో జరిగిన్నావీ శ్రీ స్కూల్ లో స్టేట్ లెవల్ ఆర్ట్ మరియు కల్చరల్ ప్రోగ్రాం లో నవంబర్ 4వ తారీకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీలో పాల్గొని ప్రతిభ కనపరిచి స్టేట్ రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అక్షర శ్రీ , జమ్మికేడు గద్వాల పట్టణం జోగోలంబ గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థిని కరీంనగర్ అలుగునూర్ సిఓఈ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో చదువుతున్న విద్యార్థిని కరీంనగర్ జిల్లా నుండి పాటల పోటీలో పాల్గొని రెండోవ బహుమతి సాధించిన సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ స్కూల్ స్టాఫ్ స్కూల్ పేరెంట్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు



మహాన్ న్యూస్

బాల్ ఠాకరే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

